## ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంకి కవిత

## దైవం మానుష రూపేణ

నీకు దేముడ్ని చూడాలనుందా?
అయితే గుడులూ గోపురాలు తిరుగుతూ
పూజలు పునస్కారాల్లో కాలం గడుపు!
నువ్వే దేవుడివి కావాలనుందా?
నీ సీటు ముందు నీ చిన్న సంతకంకోసం
పడిగాపులు పడుతున్న ఆ ముసలి జీవానికి
కాస్త ఊరట కలిగించు..అతనికి నువ్వే దేముడువి!
వైద్యానికి..మందులకీ చిల్లిగవ్వలేక
తనకి వచ్చిన వ్యాధి మరణానికి ఓ దారియని
తల్లడిల్లిపోతున్న ఓ అభాగ్యుడిని
శాంతి దూతలా దగ్గరకి చేర్చుకో
నువ్వు అతడికి ఖచ్చితంగా దైవాంశ సంభూతుడివే!
పసితనపు మనసుల్ని మసి చేయకుండా
సరళంగా.లలితంగా విద్యనభ్యసింపచేస్తే
నువ్వు కారుణ్యమూర్తివి..కరుణా సముద్రుడివేకదా!
పూబాలికల్లా అగుపించే అమ్మాయిల్ని
తోటమాలిలా కాపాడి..కాపుగాస్తే
దుష్టసంహారం చేసే కారణ జన్ముడవి నువ్వు గాక మరెవరు?
దాహానికి గుక్కెడు మంచినీళ్ళిచ్చినా
ఆకలికి గుప్పెడు మెతుకులు పెట్టినా..నువ్వు
సాక్షాత్తు భూమిపై నడయాడే భగవత్‌స్వరూపానివి!
మంచిని బ్రతికిస్తూ..నీతిని పాటిస్తూ
అందరి మనుసుల్లో అమరత్వాన్నందే నువ్వు
'దైవం మానుష రూపేణ' అన్నపదానికి
స్పష్టమైన ప్రతిరూపం నువ్వు!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"

చిరునామా:

ఫ్లాట్ నం:B-40

రోడ్ నం:4

జె జె నగర్

సైనిక్ పురిపోస్ట్

సికింద్రాబాద్

500 094

సెల్: 9393981918